లోకం పోకడ

ఇంతకు ముందులా వెంటపడి మిమ్మల్ని వేధించను.. అలాగని నన్ను లైట్ తీసుకుంటే మీ అంతుచూస్తా.. టేక్ కేర్!

బాలల కథా సంకలనాలకు కథల ఆహ్వానం

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 26 : బాలల కథా సంకలనాలకు కథలు పంపాలని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ కథలను జనవరి 20లోపు telanganasaraswathaprishath@ gmail.comకు పంపాలని సూచించారు. బాలల మూర్తిమత్వ వికాసం, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ బాంధవ్యాలు, మానవతా, నైతిక విలువలు, శాస్త్రీయ దృక్పథం, మాతృభాషా సంస్కృతుల పట్ల అభిమానం వంటి అంశాలపై కథలను ఏ ఫోర్ సైజ్‌లో ఒకటిన్నర పేజీకి మించకుండా టైప్ చేసి పంపించాలని సూచించారు. ఉత్తమ కథలకు బహుమతులను అందజేస్తామని తెలిపారు. సొంత రచన అనే హామీ కూడా జత చేయాలని, 8885245234 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

చలి వణుకు

	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	8.9°c	33.3°c
రంగారెడ్డి	10.2°c	34.2°c
మెదక్	11.2°c	33.7°c
కరీంనగర్	15.0°c	30.0°c
నిజామాబాద్	15.2°c	31.2°c
మహబూబ్‌నగర్	15.3°c	31.8°c
హైదరాబాద్	15.6°c	30.6°c
నల్లగొండ	16.4°c	29.0°c
వరంగల్	17.0°c	29.0°c
ఖమ్మం	19.0°c	29.0°c

నిపుణ

విద్య, ఉద్యోగ సమాచారం

సాలార్‌జంగ్ మ్యూజియంలో...

హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియంలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 14
- పోస్టులు: క్యూరేటర్, డిప్యూటీ క్యూరేటర్, అకౌంటెంట్, సీనియర్ ఫొటోగ్రాఫర్, గ్యాలరీ అసిస్టెంట్, ఎంటీఎస్
- విభాగాలు: ఎడ్యుకేషన్, డిస్‌ప్లే, కన్జర్వేషన్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఎంప్లాయ్‌మెంట్ న్యూస్ (డిసెంబర్ 23-29)లో ప్రచురించిన తేదీ నుంచి 45 రోజుల్లో పంపాలి.
- వెబ్‌సైట్: www.salarjungmuseum.in

సెయిల్‌లో...

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) లిమిటెడ్‌లో స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 92
- పోస్టులు: మేనేజ్‌మెంట్ ట్రెయినీ (టెక్నికల్)
- విభాగాలు: కెమికల్ ఇంజినీరింగ్, సివిల్, మెటలర్జీ, మైనింగ్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 31
- వెబ్‌సైట్: www.sail.co.in

ఎన్ఐటీలో...

అగర్తలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 27
- పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్
- సబ్జెక్టులు: బయో ఇంజినీరింగ్, కెమికల్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎంసీఏ తదితరాలు
- దరఖాస్తు, చివరితేదీ, ఎంపిక తదితరాల కోసం వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- వెబ్‌సైట్: http://www.nita.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- జనరల్ సైన్స్, జాగ్రఫీ, జనరల్ స్టడీస్ (గ్రూప్స్, డీఎస్సీ) కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

జీవవైవిధ్యానికి మరణశాసనం!

- 80 రకాల వృక్ష జాతులు, 206 రకాల మూలికలు, 56 జాతుల పొదలు.. ఇలా 313 జాతులకు చెందిన 439 రకాల అరుదైన వృక్ష సంపద
- పదహారు రకాల అరుదైన క్షీరదాలు, 139 రకాల పక్షి జాతులు, 151 జాతులకు చెందిన అకశేరుకాలు.. ఇలా 348 జాతులకు చెందిన జీవరాశులు

- వ్యవసాయ వర్సిటీ భూముల్లో హైకోర్టు నూతన భవనం నిర్మించేందుకు సర్కార్ యోచన
- జీవవైవిధ్యంతో ఆగ్రో ఫారెస్ట్రీ సృష్టి
- శాస్త్రవేత్తల దశాబ్దాల కృషి ఫలితం
- ప్రభుత్వ నిర్ణయంపై ఆందోళన

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, డిసెంబర్ 26(నమస్తే తెలంగాణ): అడవుల్లో తప్ప ఇంతటి జీవవైవిధ్యం బయట ఎక్కడా కనిపించదు. కానీ, హైదరాబాద్‌లోనూ ఇవన్నీ కలగలిసి ఉన్న కేంద్రం ఒకటి ఉన్నదని తెలిస్తే మాత్రం ఆశ్చర్యం అనిపించకమానదు. వ్యవసాయ పరిశోధకులు, విద్యార్థులకు లైవ్ ల్యాబరేటరీగా మారిన ఈ వనం రాజేంద్రనగర్‌లోని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విద్యాలయం పరిధిలో ఉన్నది. అలాగని ఇది సహజసిద్ధంగా ఏర్పడిందనుకుంటే పొరపాటే. ప్రభుత్వ సహకారంతో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు దశాబ్దాలుగా చేసిన కృషి ఫలితంగా ఈ ఆగ్రో ఫారెస్ట్రీ, అగ్రి బయోడైవర్సిటీ పార్క్ సాక్షాత్కారమైంది. ఇంతటి జీవవైవిధ్యం కలిగిన ఈ ప్రాంతం ఇప్పుడు కనుమరుగు కాబోతున్నదనే వార్త ఆందోళన కలిగిస్తున్నది. ఈ భూముల్లో హైకోర్టు నూతన భవన సముదాయాన్ని నిర్మించేందుకు ప్రతిపాదిస్తుండడం శాస్త్రవేత్తలను కలవరపాటుకు గురిచేస్తున్నది.

130 ఎకరాల్లో అగ్రి బయోడైవర్సిటీ పార్క్

రాజేంద్రనగర్‌లోని ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం పరిధిలో 70-80 ఎకరాల పరిధిలో ఆగ్రో ఫారెస్ట్రీ ఉంది. 1987లో ఒక పరిశోధన ప్రాజెక్టుగా దీనిని ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ పరిధిలో మరో 130 ఎకరాల్లో అగ్రి బయోడైవర్సిటీ పార్కు ఉంది. 2010లో అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య దీనిని ప్రారంభించారు. వైవిధ్యమైన వృక్షజాతులు, పక్షులు, కీటకాలు సహా అత్యంత అరుదైన జీవజాతులకు ఇది నిలయంగా మారింది. ఏండ్ల తరబడి వాటికి అనువైన పరిస్థితులు కల్పించడం వల్లే ఇవన్నీ ఇక్కడ వృద్ధి చెందాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

బుద్వేల్‌ను ఎంచుకున్న గత ప్రభుత్వం

హైకోర్టుకు నూతన భవన సముదాయాన్ని నిర్మించాలన్న ప్రతిపాదన కేసీఆర్ ప్రభుత్వం నుంచీ ఉంది. ఇందుకోసం బుద్వేల్‌లో 180 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూములను కాదని తాజాగా ఆగ్రో ఫారెస్ట్రీ డివిజన్, బయో డైవర్సిటీ పార్కు ఉన్న భూముల్లో నిర్మించాలని యోచిస్తున్నది. ఈ ప్రతిపాదనపై ఆందోళన వ్యక్తం చేస్తూ తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల అసోసియేషన్ (టాసా)తోపాటు బోధనేతర సిబ్బంది అసోసియేషన్ అదేరోజు న్యాయమూర్తులను కలిసి తమ ఆందోళనను వివరించింది. జీవవైవిధ్యానికి నిలయమైన ఈ ప్రాంతాన్ని వదిలేసి మరెక్కడైనా హైకోర్టును నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

'భద్రకాళి' ఆస్థాన సిద్ధాంతి శివైక్యం

- రాష్ట్ర విద్వత్ సభ ఉపాధ్యక్షుడిగా మల్లయ్య శర్మ సుపరిచితుడు

కాజీపేట, డిసెంబర్ 26: హనుమకొండ జిల్లా కాజీపేటలోని శ్వేతార్క మూల గణపతి దేవాలయ వ్యవస్థాపకులు, భద్రకాళి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి, రాష్ట్ర విద్వత్ సభ ఉపాధ్యక్షుడు అయిన వోలు అనంత మల్లయ్య శర్మ సిద్ధాంతి (60) మంగళవారం శివైక్యం చెందారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నందనం గ్రామానికి చెందిన ఈయన కుటుంబం గతంలో హనుమకొండ జిల్లా ఉనికిచర్లకు వలస వచ్చింది. ఈయన భద్రకాళి దేవస్థానానికి 10 ఏండ్లకుపైగా ఆస్థాన సిద్ధాంతిగా కొనసాగుతూ పంచాంగాన్ని రాస్తున్నారు. ఆయన అభిరుచులు సిద్ధాంతభాగం గణితం, పురోహితం, ఆధ్యాత్మిక బోధన చేసేవారు. తెలంగాణ రాష్ట్ర విద్వత్ సభకు కొంతకాలంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. మల్లయ్యశర్మ సిద్ధాంతి కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల ఆయన తల్లి పుష్పలత మరణించడంతో అప్పటి నుంచి తీవ్ర అనారోగ్యానికి గురవడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేరి చికిత్స పొందుతూ మంగళవారం పరమపదించారు. ఆయన మరణవార్త భక్తులను శోకసంద్రంలో ముంచింది. కాజీపేట పట్టణంలో బుధవారం అంత్యక్రియలను నిర్వహించనున్నట్టు భక్తులు తెలిపారు. ఈయనకు భార్య శారదాదేవి, ఇద్దరు కుమారులు రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మ ఉన్నారు.

వీడని పొగమంచు

మంగళవారం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వద్ద వ్యాపించిన పొగమంచు

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా ఉదయం వేళ దట్టమైన పొగమంచు కమ్మేస్తున్నది. చలి తీవ్రత పెరుగుతున్నది. వాతావరణంలో మార్పులు, శీతల గాలుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. చాలాచోట్ల సాధారణం కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా ఖమ్మంలో 29.3 డిగ్రీలు, అత్యల్పంగా కనిష్ఠ ఉష్ణోగ్రత సిర్పూర్‌లో 8.3 డిగ్రీలుగా నమోదైంది. తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తక్కువ ఎత్తులో బలంగా గాలులు వీస్తున్నాయని, వచ్చే మూడు రోజులు సాధారణం కంటే తక్కువగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించారు.

ఉదయం వేళల్లో పొగమంచు

వచ్చే రెండు రోజులు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, నల్లగొండ, వరంగల్‌తోపాటు సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, మేడ్చల్, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ ఉదయం వేళల్లో పొగమంచు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణశాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 29.3 డిగ్రీలు, కనిష్ఠంగా 15.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతున్నాయి. గాలిలో తేమశాతం 082 శాతం ఉండటంతో చలి తీవ్రత అధికంగా ఉంటున్నట్టు తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్‌లో మంగళవారం కనిష్ఠ ఉష్ణోగ్రత 15.6 డిగ్రీలు, గాలిలో తేమ 32 శాతంగా నమోదైనట్టు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. కాగా వికారాబాద్ జిల్లా తాండూరు నుంచి మహబూబ్‌నగర్ వెళ్తున్న బస్సు ఇబ్రహీంబాద్ గేటు వద్ద దట్టమైన పొగమంచుతో పక్కకు వెళ్లింది. అప్రమత్తమైన డ్రైవర్ బ్రేక్ వేయడంతో ఒకవైపు ఒరిగింది.

పలు విమానాల మళ్లింపు

శంషాబాద్ రూరల్/హన్వాడ, డిసెంబర్ 26: పొగమంచు కారణంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాస్ అల్‌ఖైమా ఎయిర్‌పోర్టు నుంచి శంషాబాద్‌కు మంగళవారం ఉదయం రావాల్సిన ఎయిర్ ఇండియా విమానాన్ని అధికారులు నాగపూర్ ఎయిర్‌పోర్టుకు దారి మళ్లించినట్టు తెలిసింది. దట్టమైన పొంగమంచు కారణంగా మరికొన్ని విమానాలనూ దారి మళ్లించినట్టు తెలిసింది. శంషాబాద్‌తోపాటు సమీప గ్రామాల్లోనూ ఉదయం 9.30 వరకు దట్టంగా పొగమంచు కురవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ప్రజావాణికి 2,715 దరఖాస్తులు

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి 2,715 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. వీటిలో అత్యధిక శాతం టీఎస్‌పీఎస్సీ ఉద్యోగాలు, పెన్షన్లు , డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. ఇతర సమస్యల పరిష్కారం కోసం కూడా దరఖాస్తులు చేసుకొన్నారని పేర్కొన్నారు.

స్పౌజ్ బదిలీలు చేపట్టాలి

ఖైరతాబాద్, డిసెంబర్ 26: రాష్ట్రంలో వెంటనే స్పౌజ్ బదిలీలు చేపట్టాలని తెలంగాణ స్పౌజ్ ఫోరం అధ్యక్షుడు వివేక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వద్ద ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. రెండేండ్ల నుంచి ఉపాధ్యాయులైన దంపతులు వేర్వేరు జిల్లాల్లో ఉద్యోగాలు చేస్తూ కుటుంబాలకు దూరంగా ఉంటున్నారని వివేక్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన జీవో 1,655 ప్రకారం ఉపాధ్యాయులైన దంపతులను ఒకే జిల్లాకు బదిలీ చేయాల్సి వున్నా అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి మానవీయ కోణంలో స్పౌజ్ బదిలీలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో స్పౌజ్ ఫోరం కోఆర్డినేటర్లతోపాటు 1,300 మంది ఉపాధ్యాయ దంపతులు పాల్గొన్నారు.

నేడు 'లా' స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): లా కోర్సుల్లో మిలిగిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్ బుధవారం విడుదలకానున్నది. మూడేండ్ల లా, ఐదేండ్ల లా, పీజీ లా కోర్సుల్లో సీట్లు పొందిన వారు రిపోర్ట్‌చేయాల్సిన గడువు ఈ నెల 23న ముగిసింది.

అవయవదానాన్ని ప్రోత్సహించండి: యూజీసీ

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ) : ఉన్నత విద్యాసంస్థలు అవయవదానాన్ని ప్రోత్సహించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) సూచించింది. వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 180011 4770 ను సంప్రదించాలని కోరింది.

సింగరేణి సమరం నేడే

- ఓటు వేయనున్న 39,827 మంది కార్మికులు

శ్రీరాంపూర్/మందమర్రి/రామకృష్ణాపూర్/సీసీసీ నస్పూర్/రెబ్బెన/తాండూర్, డిసెంబర్ 26: సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు బుధవారం జరుగనున్నాయి. ఆరు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో బ్యాలెట్ పద్ధతిలో ఎలక్షన్లు నిర్వహిస్తారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. అదేరోజు రాత్రి 7 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. అనంతరం ఫలితాలు వెలువడనున్నాయి. మొత్తం 13 కార్మిక సంఘాలు బరిలో నిలిచాయి. 11 ఏరియాల పరిధిలో 39,827 మంది కార్మికులు ఓటు వేయనున్నారు.

నిధులివ్వండి.. నియామకాలు చేపట్టండి

- బీఆర్‌ఏవోయూ వీసీ వినతి
- ఏపీ బకాయిల కోసం విజ్ఞప్తి
- ముగిసిన ఉమ్మడి అడ్మిషన్ల గడువు

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ) : గ్రామీణ పేద విద్యార్థులను అక్కున చేర్చుకొని.. అక్షరజ్యోతులను వెలిగిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి భారీగా నిధులివ్వాలని వర్సిటీ వీసీ కుసుంబ సీతారామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వచ్చే బడ్జెట్‌లో గ్రాంట్స్‌ను పెంచాలని విజ్ఞప్తిచేశారు. బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలని కోరారు. మంగళవారం వర్సిటీలో రిజిస్ట్రార్ ఏవీఆర్‌ఎన్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత కొంతకాలంగా రిక్రూట్‌మెంట్ నిలిచిపోవడంతో ఫ్యాకల్టీ కొరత సమస్య వర్సిటీని వేధిస్తున్నదని తెలిపారు. దీనిప్రభావం న్యాక్ ర్యాంకుపై పడుతున్నదని, మెరుగైన ర్యాంకు లేక యూజీసీ నిధులివ్వడంలేదని పేర్కొన్నారు. ఏపీ నుంచి వర్సిటీకి రావాల్సిన బకాయిలను ఇప్పించాలని వీసీ కోరారు. ఏపీ విద్యార్థులకు ఈ పదేండ్లకు అందించిన సేవలకు 250 కోట్లు రావాల్సి ఉన్నదని తెలిపారు.

ఏపీ అడ్మిషన్లకు బ్రేక్..

వచ్చే విద్యాసంవత్సరం నుంచి వర్సిటీలో ఏపీ అడ్మిషన్లను నిలిపివేయాలని అధికారులు నిర్ణయించారు. విభజన చట్టం ప్రకారం ఉమ్మడి అడ్మిషన్ల గడువు ఈ విద్యాసంవత్సరంతో ముగిసింది. ఏపీలో బీఆర్‌ఏవోయూకు 76 స్టడీ సెంటర్లున్నాయి.

12 ప్రత్యేక రైళ్ల పొడిగింపు

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): పలు రైల్వేస్టేషన్ల పరిధిలో 12 ప్రత్యేక రైళ్లను పొడిగించాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులు నిర్ణయించారు. అహ్మదాబాద్-తిరుచిరాపల్లి, విశాఖపట్నం-కర్నూల్, భువనేశ్వర్-తిరుపతి, షోలాపూర్-ఎల్‌టీటీ ముంబయి, షోలాపూర్-తిరుపతి, పూణే-అమరావతి వంటి స్టేషన్ల పరిధిలో ఈనెల 28 నుంచి జనవరి 29 వరకు రైళ్ల రాకపోకలు ఉంటాయి.

మంగళవారం ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఇంటర్ బోర్డు కార్యదర్శిగా, ఇంటర్ విద్య డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి శృతి ఓజాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఇంటర్ విద్య జేఏసీ చైర్మన్ డాక్టర్ పీ మధుసూదన్‌రెడ్డి తదితరులు

పీఆర్టీయూ నుంచి మాజీ నేతల తొలగింపు

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): పీఆర్టీయూ తెలంగాణ మాజీ గౌరవ అధ్యక్షుడు పార్వతి సత్యనారాయణను, మాజీ కోశాధికారి చంద్రశేఖర్‌లను సంఘం ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తున్నట్టు పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం చెన్నయ్య, ప్రధానకార్యదర్శి ఎస్ భిక్షం గౌడ్ తెలిపారు. వీరు సంఘం వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందున ఈ నిర్ణయం తీసుకొన్నట్టు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సర్టిఫికెట్ల పరిశీలనపై 28న ఓరియంటేషన్ ప్రోగ్రాం

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): గురుకుల పోస్టుల భర్తీకి సంబంధించి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన మార్గదర్శకాలపై సంబంధిత అధికారులకు ఈ నెల 28న ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ట్రిబ్ అధికారులు తెలిపారు. గురుకుల ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే రాత పరీక్షలను ట్రిబ్ నిర్వహించింది. 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితాలను సిద్ధం చేసింది. రిజర్వేషన్ విధానంపై పలువురు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో మెరిట్ జాబితాను ట్రిబ్ ప్రకటించలేదు.

టీటీడీ ఉద్యోగులకు ఇండ్ల పట్టాలు

- పోటు కార్మికుల వేతనాలు 38 వేలకు పెంపు
- పాలకవర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): తిరుమలలో మంగళవారం జరిగిన పాలక మండలి సమావేశంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పలు కీలక నిర్ణయాలు తీసుకున్నది. 3,518 మంది టీటీడీ ఉద్యోగులకు ఈ నెల 28న ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని, వచ్చే జనవరిలో మరో 1500 మందికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఇతరుల కోసం రూ.85 కోట్లతో మరో 350 ఎకరాలను ప్రభుత్వం నుంచి కొనుగోలు చేయాలని తీర్మానించారు. పోటు కార్మికులకు రూ.28 వేల నుంచి రూ.38 వేలకు వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం 29-12-2023 శుక్రవారం నుండి
దేవి 70 ఎంఎం ఎ/సి-ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌కు మార్చబడును
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.30,6.30
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
టివోలి ఎ/సి - సికింద్రాబాద్ 1.20,8.00
ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.45,6.20PM
ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 4.20PM
సెంట్రలియాల్ - పంజాగుట్ట 12.30,7.20PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25,7.50PM
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 1.25,7.55PM
గలేరియా -పంజాగుట్ట 1.00,7.50PM
పీవిఆర్ - ఎర్రమంజిల్ 1.25,7.50PM
పీవిఆర్ - మూసారంబాగ్ 1.25,7.50PM
ప్రెస్టిజ్ ఫ్లైమ్ - గచ్చిబౌలి 1.00PM
ఐకాన్ - హైటెక్ సిటీ 12.30,7.20PM
ATRIUM - గచ్చిబౌలి 12.30,7.20PM
ఎస్2 పివిఆర్ - మల్లాపూర్ 1.00PM
మంజీర మాల్ - కూకట్‌పల్లి 12.40,4.05
CCPL - మల్కాజ్‌గిరి 9.10,4.50PM
డి.యస్.ఎల్ - ఉప్పల్ 9.15,12.15,7.50
మంత్రామాల్ - అత్తాపూర్ 12.40,7.50PM
సుధ 70 ఎ/సి - శాలిబండ 1.00PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 12.50,7.25
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.15,10.40PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 3.50,10.40PM
పత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 11.35,6.45PM
అశోక మాల్ - వై.జంక్షన్ 7.45PM
మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 1.00,11.00PM
మిరజ్ - ఐడిపిఎల్ 1.00,11.00PM
మిరజ్ చందానగర్ 1.00,11.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.20PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 5.00,8.00
ఎఎంఆర్ -మౌలాలి 1.15,4.30PM
రాధిక ఎ/సి - కాప్రా 1.15,7.35
ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.15,4.15,7.35
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,6.15,9.30
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 10.15,4.55
పివి స్క్వేర్ - ఉప్పల్ 10.15,4.10,7.15,10.35
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.15,1.20,7.20
జిపిఆర్ -కూకట్‌పల్లి 8.00,11.15
పివిఆర్ స్క్వేర్ - కొంపల్లి 10.20,1.10,7.40
ఎఎంబి - గచ్చిబౌలి 9.35,12.40,7.35,10.40
ఎఎఎ - అమీర్‌పేట్ 1.00,7.25
గచ్చిబౌలి 11.00,7.00,10.55
చందానగర్ 10.15,1.30,4.10,10.35
జెమిని 70 ఎ/సి - వరంగల్
పివిఆర్ యస్2 - వరంగల్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
వినోద 70 ఎ/సి - ఖమ్మం
ఏషియన్ మహేశ్వరి - కొత్తగూడెం
సాయికృష్ణ ఎ/సి - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
ముక్త శ్రీనివాస - కరీంనగర్
VLS శ్రీరామ - జగిత్యాల
ఎడిసి తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
మల్టిప్లెక్స్ - గద్వాల్
ఏషియన్ తిరుమల - నల్గొండ
శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
జెమిని - మంచిర్యాల
దేవి ఎ/సి - నిజామాబాద్
రీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ జెపి ఎ/సి - ఆర్మూర్
రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్
ఏషియన్ వెంకటేశ్వర - సిద్దిపేట్
శ్రీనివాస 70 ఎ/సి - చొప్పదండి
ప్రియా 35 ఎ/సి - కామారెడ్డి
శ్రీరామ 70 ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట
అలంకార్ ఎ/సి - సూర్యాపేట్
ఎట్రోస్ కాంప్లెక్స్ - మిర్యాలగూడ

BLOCKBUSTER FAMILY ENTERTAINMENT
JIO STUDIOS RED CHILLIES ENTERTAINMENT RAJKUMAR HIRANI FILMS
A RAJKUMAR HIRANI FILM
DUNKI
డంకీ
BOOK YOUR TICKETS NOW
PRODUCED BY RAJKUMAR HIRANI AND GAURI KHAN
RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHHIBOWLI
DEVI 70MM RTC X ROAD
PRASADS MULTIPLEX NTR GARDENS
PRASAD LARGE SCREEN
CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MADINAGUDA | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI
LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI
TIVOLI SECUNDERABAD
VAISHNAVI - R. C. PURAM | CINE PLANET - KOMPALLY | CINE SQUARE - UPPAL | SIVA GANGA - DSKN | CINEPRIDE SHASHIKALA - MOOSAPET | M CUBE MALL - ATTAPUR | RADHIKA - KAPRA | SHA SHENSHA - HMT CHINTAL | SWAPNA - KATEDAN | MUKTA CINEMAS A2 MJR CINEMAS | CINETOWN INDRA NAGENDRA COMPLEX - KHARMANGHAT
GACHHIBOWLI | AMEERPET
AAA CINEMAS AMEERPET
AMR MALL MOULALI
MULTIPLEX VIJAYA LAKSHMI L. B. NAGAR
VEN